వందశాతం లక్ష్యంగా..

సమగ్ర సమాచారంతో ఓటర్ స్లిప్

- పోలింగ్ కేంద్రానికి మార్గం చూపేలా గూగుల్ మ్యాప్
- ప్రతీ ఒక్కరికి సందేశ పత్రం అందజేత

ఇల్లెందురూరల్: వందశాతం పోలింగ్ జరిగేలా జాగ్రత్తలు తీసుకుంటున్న ఎన్నికల సంఘం ప్రతీ ఓటరు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేసేలా చర్యలు చేపట్టింది. అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి ఈ దఫా పోలింగ్ శాతం పెంచే దిశగా ఎన్నిక సంఘం అడుగులు వేస్తూ వచ్చింది. ప్రతీ గ్రామంలో వీవీ ప్యాడ్‌పై ఓటు వేసే విధానంను పరిచయం చేస్తూనే అర్హులైన వారందరూ ఓటరుగా నమోదవ్వాలని చైతన్యం కలిగించింది. ప్రతీ ఒక్కరు ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని పలు రూపాల్లో విస్తృతంగా ప్రచారం చేసింది. ఇందులో భాగంగానే ఓటరుస్లిప్‌ల తయారీలోనూ జాగ్రత్తలు తీసుకుంది. ప్రతీ స్లిప్‌పై సమగ్ర సమాచారం పొందుపర్చి ఓటర్లకు పంపిణీ చేసింది.

నవ్యంగా పోల్ స్లిప్..

ఈ దఫా ఓటరు స్లిప్‌ను నవ్యంగా రూపొందించారు. ఇదిలా ఉండగా గతంలో ఓటరు స్లిప్‌లను రాజకీయ పక్షాల నేతలే ముద్రించి పోలింగ్‌కు ఒకటి, రెండు రోజుల ముందు ఓటర్లకు పంపిణీ చేసేవారు. ఓటరు చీటీల పంపిణీ పేరుతో గుట్టు చప్పుడు కాకుండా ఆయా పార్టీలు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నాయని గుర్తించిన ఎన్నికల సంఘం గత ఎన్నికల నుంచి అధికారికంగా ఓటరు స్లిప్‌లను స్వయంగా ముద్రించి పంపిణీ చేస్తోంది. గత ఎన్నికల సమయంలో స్లిప్ చాలా చిన్నదిగా ఉండి ప్రింటింగ్ కూడా సరిగా కనిపించేంది కాదు. కానీ ఈ దఫా సమగ్ర సమాచారంతో ఓటరు స్లిప్‌లను


ఓటర్ స్లిప్

పెద్ద సైజులో ముద్రించారు. ఓటరు పేరు, చిరునామా, ఓటరు సంఖ్య, పోలింగ్ కేంద్రం, పోలింగ్ తేదీ, ఓటరు గుర్తింపు కార్డు నెంబర్, సమయం, హెల్ప్‌లైన్ నంబర్ వంటి వివరాలు పొందుపర్చారు. ఇంతేకాకుండా మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు వీలుగా బూత్ స్థాయి అధికారి పేరు, మొబైల్ నెంబర్ కూడా ముద్రించారు.

కేంద్రానికి చేరేలా గూగుల్ మ్యాప్

నేరుగా పోలింగ్ కేంద్రానికి స్లిప్ వెనుక పోలింగ్ కేంద్రంను గూగుల్ మ్యాప్ ముద్రించారు. నియోజకవర్గం, పోలింగ్ కేంద్రం పేరు, బీఎల్‌వో ఫోన్ నంబర్ ముద్రించారు ఓటు వేసేందుకు ఈ ఓటరు చీటీతోపాటు ఎన్నికల సంఘం ధృవీకరించిన 12 రకాల గుర్తింపు కార్డులో ఏదైనా ఒక దానిన తీసుకెళ్లాలని ఇందులో సూచించారు.

ముమ్మరంగా పంపిణీ..

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్‌బూత్‌ల వారీగా బీఎల్‌ఓలు ఇంటింటికి తిరిగి స్లిప్‌లను పంపిణీ చేస్తున్నారు. ఈ సమయంలో కుటుంబంలో ఓటరుగా నమోదైన వ్యక్తికి మాత్రమే స్లిప్‌లు అందజేస్తున్నారు. ఇంట్లో ఉన్న ఓటర్లు అందరికీ ఓటరు పత్రాలు తీసుకున్నట్లు రసీదుగా రిజిష్టర్‌లో సంతకం లేదా వేలిముద్ర తీసుకుంటున్నారు. బీఎల్ ఓలు ఓటర్ల ఇంటికి వెళ్లిన సమయంలో ఆ ఇంటికి తాళం వేసి ఉంటే అలాంటి వారికి పోలింగ్ జరిగే రోజున బూత్‌లెవల్ అధికారులు హెల్ప్‌లైన్ సెంటర్


స్లిప్ అందజేస్తున్న బీఎల్‌ఓ


ఎన్నికల సంఘం ముద్రించిన సందేశపత్రం

లో ఓటరు చీటీలు అందించనున్నారు.

స్లిప్‌తోపాటు సందేశ పత్రం

ఓటర్ల ఇళ్లకు వెళ్లిన సమయంలో ఓటరు చీటితోపాటు ఎన్నికల సంఘం ప్రత్యేకంగా ముద్రించిన సందేశపత్రాన్ని కూడా ఓటర్లకు పంపిణీ చేస్తున్నారు. దేశ భవిష్యత్‌ను మార్చే శక్తి ఓటుకు మాత్రమే ఉంటుందని, ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే సందేశంతో సీ-విజిల్ యాప్, 1950 టోల్‌ఫ్రీ నంబర్, ఓటరు గైడ్.. ఇలా మూడు రకాల కరపత్రాలను ముద్రించారు. స్వేచ్ఛగా ఓటును వినియోగించుకొని మంచి నాయకులను ఎన్నుకోవాలనే భావనను సందేశ పత్రం ద్వారా ఎన్నికల సంఘం కలిగిస్తోంది.

వలసదారుల ఆటలు సాగవు

- కొత్తగూడెం బీఆర్‌ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు


కొత్తగూడెంఅర్బన్: ప్రచారంలో వనమా వెంకటేశ్వరరావు, నాయకులు


పాల్వంచ: ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం నియోజకవర్గంలో వలసదారుల ఆటలు సాగవని, బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొత్తగూడెం, పాల్వంచలను ట్విన్ సిటీలుగా అభివృద్ధి చేశామని, కిన్నెరసాని నీరు నిరంతరం సరఫరా చేస్తూ అందరికీ నీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గంలో లక్ష ఇళ్లు కట్టించానని, ఇళ్ల స్థలాలు ఇచ్చి పేదలను ఆదుకున్నానన్నారు. ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లు లేని ప్రజలకు పాత కొత్తగూడెంలో స్థలాల్ని కేటాయించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, వార్డు కౌన్సిలర్లు సాహేరబేగం, రుక్మాంగధర్‌బండారి, వేణు, మోరె రూప, నాయకులు మహ్మద్ యూసఫ్, కూరపాటి సుధాకర్, కుమార్, పాల్గొన్నారు.

కేటీపీఎస్ విస్తరణే ధ్యేయం..

పాల్వంచ: కేటీపీఎస్ ఉద్యోగుల సంక్షేమంతో పాటు, కర్మాగార విస్తరణకు కృషి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కేటీపీఎస్ ఉద్యోగులతో గేట్ మీటింగ్ నిర్వహించారు. కేటీపీఎస్‌లో మరో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణం, పీఆర్‌సీ 7 శాతం పెరిగేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి కృష్ణ, కిలారు నాగేశ్వరరావు, మంతపురి రాజుగౌడ్, దాసరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని గొల్లగూడెంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్ ఆధ్వర్యంలో వనమా వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.

సుజాతనగర్: మండలంలోని వేపలగడ్డలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షులు రెడ్డెం తులసిరెడ్డి, నాయకులు లింగం సత్తిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక..

కొత్తగూడెం రూరల్: లక్ష్మీదేవిపల్లి మండలం, పునుగుడు చెలక గ్రామంలోని సీపీఐకి చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే వనమా సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. వారికి పార్టీ కండువా కప్పి వనమా ఆహ్వానించారు. నాయకులు కాసుల వెంకట్, ముత్యాల వీరభద్రం, సర్పంచ్ పాయం కాంతమ్మ, పెంచాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఎవరూ చేయని అభివృద్ధి చేశా..


టేకులపల్లి : ప్రచారంలో మాట్లాడుతున్న హరిప్రియ


బయ్యారం : ప్రచారం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బిందు

- ఇల్లెందు బీఆర్‌ఎస్ అభ్యర్థి హరిప్రియ

టేకులపల్లి: గతంలో ఎవరూ చేయని విధంగా ఇల్లెందు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, ఇది ఇలాగే కొనసాగాలంటే మరోమారు తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇల్లెందు బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోతు హరిప్రియ కోరారు. టేకులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఆమెప్రచారం చేశారు. ఈసందర్భంగా గోలియాతండా గ్రామపంచాయతీ పరిధిలోని బీ కాలనీ తండా, చుక్కాలబోడు, ముత్యాలంపాడు క్రాస్‌రోడ్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పలువురు బీఆర్ఎస్‌లో చేరగా వారికి హరిప్రియ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా రాధ, నాయకులు బొమ్మెర వరప్రసాద్, బోడ బాలునాయక్, ఆమెడ రేణుక, కంభంపాటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

ఇల్లెందురూరల్/బయ్యారం/గార్ల: బీఆర్‌ఎస్ ఇల్లెందు అభ్యర్థి బానోత్ హరిప్రియ విజయాన్ని కాంక్షిస్తూ ఆ పార్టీ శ్రేణులు ఇల్లెందు రూరల్ మండలంలోని సుదిమళ్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడిచిన దశాబ్ద కాలంగా సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ.. మరోసారి విజయం సాధిస్తే అమలు చేయబోయే పథకాలపై ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో కుంజ సుగుణయ్య, జక్కుల కృష్ణ, లక్ష్మీనరసింహ, ఊకే ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు. ఇక బయ్యారం మండలంలోని జగత్‌రావుపేట పంచాయతీలో బీఆర్‌ఎస్ అభ్యర్థి హరిప్రియ తరఫున ప్రచారం చేసిన మహబూబాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ బిందు మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌తోనే రైతు రాజ్యం సాధ్యమవుతుందని తెలిపారు. 24 గంటలపాటు ఉచిత విద్యుత్‌తోపాటు పోడురైతులకు పట్టాలు, రైతుబంధు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని తెలిపారు. ఎంపీపీ మౌనిక, నాయకులు పాల్గొన్నారు. గార్ల మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యాన ప్రచారం చేశారు. ఎంపీపీ శివాజీచౌహాన్‌తో పాటు లింగాల ఉమేష్, శీలంశెట్టి రమేష్, ఖదీర్, రాధాకృష్ణ, భాస్కర్‌రావు, కొండల్‌రావు, ఉమేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

‘కూనంనేని’ తరఫున ప్రచారం


సింగరేణి(కొత్తగూడెం): ప్రచారం నిర్వహిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): ఐక్యతతో కొత్తగూడెం సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావును గెలిపించుకుంటామని అంజుమన్ ఏ ఉమ్మదియా ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు నయిమ్ ఖురేషి అన్నారు. శనివారం కొత్తగూడెం పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముస్లిం జమాతుల పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మిత్రపక్షాల అభ్యర్థి కూనంనేనిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రచారం..

కూనంనేని విజయాన్ని కాంక్షిస్తు సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సింగరేణి కార్మికులకు సొంతింటి కల నెరవేర్చే నాయకులు కూనంనేని అని గుర్తుచేశారు. ఏఐటీయూసీ నాయకులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు. కూనంనేని సాంబశివరావు గెలుపుకోరుతూ నాయకులు ప్రచారం చేశారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కె.రాజకుమార్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, నాయకులు యర్రగాని కృష్ణయ్య, వంగా వెంకట్, రమణమూర్తి, క్రిష్టాఫర్ నరసయ్య, లక్ష్మీనారాయణ, రాము ధనలక్ష్మి, చంద్రశేఖర్, శివ, భాగ్య, స్వరూప, సాగర్ తదితరులు పాల్గొన్నారు

సుజాతనగర్: కూనంనేని సాంబశివరావుకు టీడీపీ పూర్తి మద్దతును ప్రకటిస్తోందని, కూనంనేని గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు కాపా కృష్ణమోహన్ అన్నారు. మండలకేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడగా పార్టీ మండలాధ్యక్షుడు మండవ సురేష్, నాయకులు చారుగుండ్ల దేవి ప్రసాద్, ఉబ్బనపల్లి నాగమౌళి, వైఆర్ ప్రసాద్, ఏలూరు వెంకటనారాయణ, ఇంటూరి జనార్దన్‌రావు, ఆర్కే ప్రసాద్, మిర్యాల సత్యనారాయణ, శ్రీనివాసరావు, కోనేరు శ్రీను, మల్లెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఎన్‌సీసీ ఆధ్వర్యంలో రక్తదానం

సూపర్‌బజార్(కొత్తగూడెం): సింగరేణి మహిళా కళాశాల ఎన్‌సీసీ కేడెట్లు శనివారం రక్తదానం చేశారు. కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ నవీన్ యాదవ్ ఆదేశానుసారం సింగరేణి కళాశాలతోపాటు, కొత్తగూడెం, మణుగూరు తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలు, కొత్తగూడెం శ్రీరామచంద్ర కళాశాలలకు చెందిన 80 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిహెచ్ శారద, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ ఆఫీసర్ కె శ్రీలత, కేర్ టేకర్లు, మధు, అనురాధ, శేఖర్, రుచిత తదితరులు పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న ఎన్‌సీసీ కేడెట్

శిశువుల గుర్తుగా మొక్కలు పంపిణీ

చుంచుపల్లి: కొత్తగూడెం పట్టణంలోని పలు ఆస్పత్రుల్లో శుక్ర, శనివారాల్లో అప్పుడే పుట్టిన బిడ్డల తల్లులకు మొక్కల రాజశేఖర్ డాక్టర్ల చేతుల మీదుగా పలు రకాల మొక్కలను పంపిణీ చేశారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపడుతున్న మొక్కల రాజశేఖర్‌ను డాక్టర్ స్వప్న శంకర్ నాయక్‌తో పలువురు ప్రముఖులు అభినందించారు.

భవిష్యత్‌కు బాటలు వేయాలన్నదే లక్ష్యం

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం నియోజకవర్గంలోని అన్నీ వర్గాల ప్రజల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలన్నదే తన లక్ష్యమని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జలగం వెంకట్రావు అన్నారు. శనివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింహం గుర్తుపై ఓటు వేసి తనని గెలిపించాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీటీసీల మద్దతు..

చుంచుపల్లి: చుంచుపల్లి మండల పరిధిలోని త్రీ ఇంక్‌లెన్‌ ఎంపీటీసీ బోడా శారద, పెనుబల్లికి ఎంపీటీసీ భూక్యా రుక్మిణి బీఆర్‌ఎస్‌ను వీడి స్వతంత్ర అభ్యర్థి జలగం వెంకట్రావుకు మద్దతు తెలిపారు. వారితో పాటు మండలానికి చెందిన పలువురు మాజీ సర్పంచులు, సీనియర్ నాయకులు జలగం వెంకట్రావు పక్షాన చేరారు.

కొత్తగూడెంటౌన్: అసెంబ్లీ ఎన్నికల్లో జలగం వెంకట్రావును గెలపించాలని కోరుతూ రామవరంలో


కొత్తగూడెం అర్బన్: జలగం వెంకట్రావ్‌కు హారతి ఇస్తున్న మహిళలు

జలగం యువసేనా నాయకులు సూరిమేను మోహన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా జలగంను గెలిపించాలని సింహం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సందా శ్రీను, కల్లూరీ స్వప్న, సనం, రాజ్‌కుమార్, శివ, చింటూ, నితిన్ తదితరులు పాల్గొన్నారు..

సమయపాలన తప్పనిసరి


మాట్లాడుతున్న సీడీపీఓ నిర్మల జ్యోతి

జూలూరుపాడు: అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటించాలని ఐసీడీఎస్ చంద్రుగొండ ప్రాజెక్టు సీడీపీఓ సీహెచ్ నిర్మల జ్యోతి అన్నారు. శనివారం జూలూరుపాడు, కొమ్ముగూడెం, పాపకొల్లు సెక్టార్ల సమావేశం జరిగింది. జూలూరుపాడు, కొమ్ముగూడెం సెక్టార్ సమావేశాలకు ఆమె హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలను సమయానికి తెరిచి ఉంచాలని, పిల్లల హాజరుశాతాన్ని పెంచాలన్నారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. బాల్య వివాహాలు, మహిళల హక్కులు, పోక్సో చట్టం, చైల్డ్‌లైన్ హెల్ప్ లైన్ -1098, ఉమెన్ హెల్ప్ లైన్-181 గురించి ఆమె అంగన్‌వాడీ టీచర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు లక్ష్మీ, నాగమణి, శంకుతల, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో ప్రతిభ

కొత్తగూడెంటౌన్: హైదరాబాద్ బాచుపల్లిలో శుక్ర, శనివారాల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో నవభారత్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి కొట్టి సాయి శ్రీవాత్సవ్ బెస్ట్ స్ట్రోక్ 200, 50 మీటర్ల విభాగంలో రెండు కాంస్య పతకాలను సాధించారు. ఈ మేరకు సాయిశ్రీవాత్సవను ప్రిన్సిపల్ ఎం.వి శ్రీనివాసరెడ్డి, కోచ్‌లు శ్యామ్యూల్, రాంబాబు, సంధ్య, హనుమంతరాజు, సామ్యేల్ పలువురు అభినందించారు.

హైదరాబాద్‌లో 67వ ఎస్‌జీఎఫ్ తెలంగాణ స్టేట్ లెవల్ స్విమ్మింగ్ టోర్నమెంట్‌లో రుద్రంపూర్ సెయింట్ జోసఫ్ హైస్కూల్ విద్యార్థి ఛత్రపతినాథ్


సాయిశ్రీ వాత్సవ్


ఛత్రపతినాథ్

50, 100, 200 ఫ్రీ స్టైయిల్ బ్యాక్ స్ట్రోర్ విభాగంలో మూడు కాంస్య పతకాలను సాధించారు. ఈ మేరకు ఛత్రపతినాథ్‌ను ప్రిన్సిపల్ రాజశేఖర్‌రెడ్డి అభినందించారు.

పోలింగ్ విధుల్లో మినహాయింపు ఇవ్వాలి

సింగరేణి (కొత్తగూడెం): అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, గర్భవతులు, తల్లులకు ఎన్నికల డ్యూటీల నుంచి మినహాయింపు ఇవ్వాలని, అంతేకాకుండా వారికి కోరుకున్న విధంగా పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేయాలని బీఎంఎస్ జాతీయ కార్యదర్శి పి. మాధవ నాయక్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ విధులకు ఉద్యోగుల సమ్మతి గాని సంబంధిత డిపార్ట్‌మెంట్ల హెచ్ఓడీల అభిప్రాయం లేకుండా ఉద్యోగుల లిస్టు కలెక్టర్ కార్యాలయానికి పంపించారని పేర్కొన్నారు.

వాడవాడలా ప్రచార హోరు..

జూలూరుపాడు: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరుగ్యారంటీలు అమలు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ వైరా ఎమ్మెల్యే అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే అభ్యర్థి రాందాస్ నాయక్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, హస్తం గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, బొడ్డు కృష్ణయ్య, బానోత్ లాలునాయక్, సర్పంచ్‌లు బానోత్ శాంతిరామ్, బోడా శాంతిరామ్, వెంగన్నపాలెం ఎంపీటీసీ సభ్యుడు దుద్దుకూరి మధుసూధన్‌రావు, నున్నా రంగారావు, సుమంత్, ముత్తినేని రామయ్య, వేల్పుల నరసింహారావు, రాంశెట్టి రాంబాబు, బానోత్ కిషన్, నర్వనేని పుల్లారావు, యల్లంకి పుల్లయ్య, కంచర్ల హరీష్, దుద్దుకూరి శ్రీనివాసరావు, లకావత్ లచ్చు నాయక్, లకావత్ చందర్, పోతురాజు నాగరాజు, చాపలమడుగు నరసింహారావు, కొలిపాక వెంకటేశ్వర్లు, మిర్యాల కిరణ్, సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, టీడీపీ మండల అధ్యక్షుడు యల్లంకి కృష్ణయ్య, వడ్డే వెంకటనారాయణ, చలమల గోవిందు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ డిజిటల్ ప్రచారం..

టేకులపల్లి: ప్రచారంలో భాగంగా బీజేపీ డిజిటల్ ప్రచారం చేస్తోంది. మండలంలో వ్యాన్‌కు అమర్చిన డిజిటల్ స్క్రీన్‌లో నరేంద్ర మోదీ తెలుగులో సంభోదిస్తూ బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచార వీడియో నాయకులు ప్రదర్శిస్తున్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో...

పాల్వంచ: నియోజక వర్గ ప్రజలు వీడి మార్పు కోరుకుంటున్నారని, బీఎస్పీతోనే ఇక్కడ సరికొత్త అభివృద్ధి జరుగుతుందని ఆ పార్టీ నియోజక వర్గ అభ్యర్థి యెర్రా కామేశ్ అన్నారు. శనివారం మున్సిపాలిటీలోని పలు ఏరియాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తనను ఆదరించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కాటబోయిన వసుంధర, కంపటి కిశోర్, బాబు, మార్తమ్మ, మంజు తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: ఇల్లెందు బీఎస్పీ అభ్యర్థి బాదావత్ ప్రతాప్‌ను గెలిపించాలని మండల అధ్యక్షుడు పూనెం రామస్వామి, కార్యదర్శి రంజిత్, పద్మ, అరుణలతో పాటు నాయకులు మండలంలోని అన్ని గ్రామాల్లో ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. బీఎస్పీని గెలిపించాలని కోరారు.

జూలూరుపాడు: బీఎస్పీ వైరా ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ రాంబాబు నాయక్ మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు నాయక్ ఇంటింటికి తిరిగి ఏనుగు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలిన ప్రజలను కోరారు. పార్టీ నాయకులు తంబర్ల నరసింహారావు, దేవరకొండ నిర్మల, కంచపోగు నరసింహారావు, శరత్, లలిత, బానోత్ రజనీ, మందా మోసే, మంతెన ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ విప్లవ పార్టీల అభ్యర్థి మోకాళ్ల కృష్ణను గెలిపించాలని కోరుతూ నాయకులు ప్రచారం నిర్వహించారు. మండలంలోని గ్రామాల్లో కల్తి వెంకటేశ్వర్లు, భూక్య హర్ష్య, ఎట్టి నరసింహారావు తదితర నాయకులు రోడ్ షో ద్వారా ప్రచారం నిర్వహించారు. స్వతంత్ర అభ్యర్థులు గుమ్మడి అనురాధ గుర్తు ఎయిర్ కండీషన్‌పై ఓటు వేసి గెలిపించాలని ధర్మపురి వీరబ్రహ్మచారి, జర్పుల సుందర్, కాంపాటి పృథ్వీ తదితరులు మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

కొత్తగూడెంటౌన్: జలగం, వనమాలు ఎవరు వచ్చినా కొత్తగూడెం అభివృద్ధికి గాని ప్రజలకు గాని ఒరిగిందేమి లేదని, ప్రజలు తనకు మద్దతు ఇచ్చి రానున్న ఎన్నికల్లో గెలిపించాలని తెలంగాణ ఉద్యమపోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రావణబోయిన నర్సయ్య అన్నారు. పట్టణంలోని పాలు ప్రాంతాల్లో శ్రావణబోయిన నర్సయ్య ప్రచారం నిర్వహించారు. పల్లకి గుర్తుపై ఓటువేసి తనను గెలిపించాలని కోరారు.

అధికారంలోకి రాగానే కొత్త మండలాలు


టేకులపల్లి : ప్రచారంలో మాట్లాడుతున్న కోరం కనకయ్య


ఇల్లెందు రూరల్ :ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

- ఇల్లెందు కాంగ్రెస్ అభ్యర్థి కనకయ్య

టేకులపల్లి: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడం ఖాయమని.. ఆ వెంటనే ప్రజలు కోరుతున్నట్లుగా బోడు సహా ఇంకొన్నికొత్త మండలాలు ఏర్పాటుచేయిస్తామనని ఇల్లెందు కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య వెల్లడించారు. టేకులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఆయన ప్రచారం చేయగా నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ బీఆర్‌ఎస్ నేతలకు అసత్య ప్రచారాలు చేయడం, హామీలను విస్మరించడం తప్ప ఇతర అంశాలపై శ్రద్ధ లేదని ఆరోపించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నామని చెప్పే బీఆర్‌ఎస్ నేతలకు గిరిజన తండాలు ఆదివాసీ గూడేల్లో ప్రజలు ఇక్కట్లు కానరావడం లేదని చెప్పారు. నాయకులు బానోత్ సుజాత, భూక్యా దేవా, గుగులోత్ రాంచందర్, ఉండేటి ప్రసాద్, పూనెం ఉమా సురేందర్, ఎదళ్లపల్లి బాబు, మోకాళ్ల రమాదేవి, బోడా నిరోషా చింతా శాంతకుమారి, ఊకె రామకృష్ణ, బాణోత్ పూర్ణ, భట్టు శివ, మధురెడ్డి, పోశాలు, గణేష్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

ఇల్లెందు/ఇల్లెందురూరల్/గార్ల: కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ఇల్లెందు మండలంలోని సీఎస్పీ బస్తీ గ్రామ పంచాయతీ పరిధిలో నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెబుతూ, కనకయ్యను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులి సైదులు, ఎంపీటీసీ పాయం కృష్ణప్రసాద్, నాయకులు కుడితి శ్రీనివాస్, పినబయిన వెంకన్న, బుచ్చిరెడ్డి, కొచ్చర్ల క్రాంతి, ఘని, నిర్మలమేరి, ఎల్లాబాయి, పాషా, అంజి, సాగర్ పాల్గొన్నారు. ఇక ఇల్లెందు కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్యకు మద్దతు ప్రకటిస్తున్నట్లు భారతీయ దళిత మైనార్టీస్ విమోచన సమితి, డా.బీఆర్ అంబేడ్కర్ సమాఖ్య చైర్మన్ గొల్లపల్లి దయానంద్ వెల్లడించారు. కాగా, కనకయ్య గెలుపును ఆకాంక్షిస్తూ గార్ల మండలంలోని పలు గ్రామాల్లో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆధ్వర్యాన ప్రచారం చేశారు. నాయకులు దనియాకుల రామారావు తోపాటు శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, అజ్మీరా బస్సీలాల్, మాలోత్ వెంకట్‌లాల్, గుండా వెంకట్‌రెడ్డి, నాగేశ్వరరావు, రాముగౌడ్, రావూజీ పాల్గొన్నారు.